E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో

పని చేయుటకు నియోజకవర్గాలవారీగా

విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387

PUBLISHED: TELANGANA    సంపుటి :01    సంచిక :170    శనివారం 30 మే 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

# దేశ రాజకీయాల్లో టీడీపీ టాప్

## ప్రాంతీయ పార్టీల్లో ఆదాయంలో నెంబర్ వన్

టీడీపీకి రూ.228 కోట్ల ఆదాయం

ఖర్చుల్లో వైసీపీ టాప్

జనసేనకు రూ.64 కోట్ల ఆదాయం

బీఆర్ఎస్‌కు వడ్డీతో భారీ లాభం

తృణమూల్ రెండో స్థానంలో

పార్టీల ఆదాయం భారీగా తగ్గింది

చందాలతో టీడీపీ ఖజానా ఫుల్

వైసీపీ ఖర్చులు రూ.340 కోట్లు

ప్రాంతీయ పార్టీల లెక్కలు బయటకు

ఏడీఆర్ రిపోర్ట్‌తో ఆసక్తికర వివరాలు

36 పార్టీల ఖర్చులు అధికం

టీడీపీకి విరాళాల జోరు

జనసేనకు సభ్యత్వ ఫీజులే బలం

బీఆర్ఎస్ ఆదాయంలో వడ్డీదే వాటా

ఎన్నికల తర్వాత మారిన లెక్కలు




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్ :** దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకు సంబంధించి ఆదాయాల లెక్కలు ఆసక్తికరంగా మారాయి. 36 ప్రాంతీయ పార్టీలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం.. గత ఆర్థిక సంవత్సరం 2023-2024తో పోలిస్తే 51.57 శాతం తగ్గింది. ఆసక్తికరంగా 21 పార్టీలు ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేయడం విశేషం. మే 27న ఏడిఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) రిపోర్ట్ ద్వారా ఆసక్తికర విషయాలు తెలిశాయి. 2024-25కు సంబంధించి 67 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీలు ఉంటే.. వాటిలో 36 పార్టీలకు సంబంధించి ఆడిట్ వివరాలు వెల్లడించారు.

2024-2025లో 36 ప్రాంతీయ పార్టీలకు రూ.1,192 కోట్ల ఆదాయం రాగా.. వీటిలో రూ.1,433 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాంతీ పార్టీలు వచ్చిన ఆదాయం కంటే రూ.241 కోట్లు (20.13%) ఎక్కువ ఖర్చు చేయడం విశేషం. టీడీపీకి 2024-2025లో రూ.228.31 కోట్ల ఆదాయం వచ్చింది. వీటిలో రూ.120 కోట్లు రుసుము, చందాల రూపంలో వచ్చాయి.. విరాళాలుగా రై.85.20 కోట్లు.. బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రూ.23.02 కోట్లు.. అలాగే మరో రూ.0.05 కోట్లు వచ్చినట్లు తెలిపారు. రెండో స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ రూ.219.35 కోట్లతో ఉంది, మూడో స్థానంలో వైఎస్సార్‌సీపీ రూ.140.38కోట్లు, బీఆర్ఎస్ రూ.123.67 కోట్లు, బీజేడీ రూ.110.13 కోట్లు, ఏఐడీఎంకే రూ.86 కోట్లు, జనసేన రూ.64 కోట్లు ఆదాయం వచ్చింది.

మిగతాది 2 లో..

# దేశంలో ధాన్యం సేకరణలో రాష్ట్రం నంబర్ వన్: మంత్రి ఉత్తమ్





# రాహుల్ గాంధీతో భేటీ.. రాజ్యసభ పదవి కోరిన షర్మిల




# నీట్ పేపర్ లీక్ వ్యవహారం

## సుప్రీంకోర్టులో ఎన్టీఏ అఫిడవిట్ దాఖలు




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్:** నీట్ యూజీ పరీక్షల పేపర్ లీక్ వివాదంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో కీలకమైన అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే, సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్‌టీఏ పాత తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేదని వ్యాఖ్యానించిన నేపథ్యంలో.. పరీక్షా విధానంలో తాము తీసుకొచ్చిన విస్తృతమైన సంస్కరణలు, భద్రతా మార్పులను ఎన్‌టీఏ కోర్టుకు వివరించింది.


# దమ్ముంటే నా సవాల్ స్వీకరించు

## కేటీఆర్ కు పొంగులేటి మరోసారి చాలెంజ్




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్ :** తెలంగాణ రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య సవాళ్ల పర్వం రంజుగా మారింది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇరువురి మధ్య పంచ్ డైలాగులు పేలుతున్నాయి. ఈ క్రమంలో 'సవాళ్లు చేయడం..పారిపోవడం నీతిలేని కాంగ్రెస్ నేతలకు అలవాటు!'అంటూ ఎక్స్ వేదికాగ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు తాజాగా మంత్రి పొంగులేటి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లే మాప్రభుత్వానికి రిఫరెండం అని, ఈ సవాల్ ను స్వీకరించే దమ్ముందా లేదా కేటీఆర్ అని ప్రశ్నించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడే దమ్ము లేకే హైదరాబాద్ ఇండ్ల మీద పడ్డావ్. అదే హైదరాబాద్‌లో ఇండ్ల అంశంపై సవాల్ చేస్తే ఆ సవాల్?ను స్వీకరించే ధైర్యం లేక పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నావ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాది చేతల ప్రభుత్వం కాబట్టే చిత్తశుద్ధి, సత్తా ఉన్నాయి కాబట్టే... తొలి రెండున్నరేళ్లలోనే గ్రామాల్లో 4.5 లక్షల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించామన్నారు.

# కల్తీ మద్యం తాగి 15 మంది మృతి.. పలువురి పరిస్థితి అత్యంత విషమం




**న్యూస్ డెస్క్, 29 మే (తెలుగు గళం న్యూస్):** కల్తీ మద్యం తాగి ఏకంగా 15 మంది దుర్మరణం పాలైన హృదయవిదారక ఘటన మహారాష్ట్ర లోని పింప్రి-చించ్వాడ్, పుణె జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకుంది. మరికొంతమంది ఆసుపత్రుల్లో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం.. పింప్రి-చించ్వాడ్ పరిధిలోని దాపోడి, ఫుగేవాడి ప్రాంతాల్లో అత్యధికంగా 8 మంది మరణించారు. అటు పుణె నగర పరిధిలోని కాలేపడల్ ప్రాంతంలో ముగ్గురు, హడప్సర్ ప్రాంతంలో ఇద్దరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లుగా తెలుస్తోంది.

# ఆర్‌బీఐ సంచలన ప్లాన్

## కాగితపు నోట్ల స్థానంలో 'ప్లాస్టిక్ కరెన్సీ'..!




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్ :** భారతదేశ కరెన్సీలో త్వరలోనే సరికొత్త మార్పు రాబోతుందని, ఇందుకోసం ఆర్బీఐ సంచలన ప్లాన్ సిద్ధం చేసిందని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గత కొన్నేండ్లుగా అందుబాటులో ఉన్న సాంప్రదాయ కాగితపు నోట్ల స్థానంలో ప్లాస్టిక్ (పాలిమర్ ఆధారిత) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కసరత్తులు ప్రారంభిస్తోందని తాజా నివేదికలు చెబుతున్నాయి.

# గోదావరి పుష్కరాలపై పవన్ కల్యాణ్ ఫోకస్

## కార్యాచరణ ప్రకటన


**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్ :** గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో మునిగిపోయింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. దీనికోసం డిప్యూటీ సీఎం గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి మరీ పని చేస్తున్నారు.. ఇక, గోదావరి పుష్కరాల ముందు కాలుష్య నియంత్రణపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. స్వచ్ఛ గోదావరి పవిత్ర పుష్కరాలు పేరుతో కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. ఆరు జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీలను గుర్తించి వాటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గోదావరిలోకి మురుగు నీరు నేరుగా కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీల సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి ప్లాంట్లు నిర్మించాలని.. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నిధులతో పాటు అవసరమైతే స్వచ్ఛాంధ్ర నిధులను కూడా వినియోగించాలని ఆదేశించారు.

ప్రస్తుతం రోజుకు 104 మిలియన్ లీటర్ల మున్సిపల్ మురుగు, 8.38 మిలియన్ లీటర్ల గ్రామీణ మురుగు గోదావరిలో కలుస్తోందని అధికారులు గుర్తించారు. మరోవైపు ఆంధ్ర పేపర్స్ నుంచే రోజుకు 32 మిలియన్ లీటర్ల పారిశ్రామిక కాలుష్యం విడుదల అవుతుండగా.. 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం కూడా జీవనదిని తీవ్రంగా కలుషితం చేస్తున్నట్టు వెల్లడైంది.



## తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్

### ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్** ఓవైపు ఎండలు, మరోవైపు వానలు, సూపర్ ఎల్నీనో అంటూ వస్తున్న వార్తలతో సతమతమవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించి ఐఎండీ ఈరోజు తన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంత కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌తో కూడిన మధ్య తెలంగాణ ప్రాంతాల్లో ఈసారి భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్‌లోని మధ్య కోస్తా ప్రాంతాల్లో కూడా రుతుపవనాల ప్రభావం అనుకూలంగా ఉండనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ వర్షాలు ఉభయ రాష్ట్రాల్లోని వ్యవసాయ రంగానికి, తాగునీరు, భూగర్భ జల వనరుల పునరుద్ధరణకు ఎంతో ఊరటనిస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

దేశవ్యాప్తంగా 'సూపర్ ఎల్ నినో' ఆందోళన

తెలుగు రాష్ట్రాలకు సానుకూల అంచనాలు ఉన్నప్పటికీ, దేశవ్యాప్త పరిస్థితి మాత్రం కొంత ఆందోళనకరంగానే ఉండేలా కనిపిస్తున్నట్లు ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్ నినో' ప్రభావం కారణంగా దేశంలోని ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణ పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా, లభించే ప్రతి నీటి చుక్కను ఆచితూచి, పొదుపుగా వాడుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.

## సర్ పై కాంగ్రెస్ శిక్షణా షురూ

### కుట్రలు జరగకుండా చూసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ అలర్ట్



**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్** కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించిన ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై తెలంగాణ కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ఈ ప్రక్రియ సమయంలో అనుసరించాల్సిన తీరుపై కాంగ్రెస్ పార్టీ తమ నేతలకు శిక్షణను శుక్రవారం గాంధీ భవన్‌లో ప్రారంభించింది. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీపీసీసీ మాస్టర్ ట్రైనీలకు ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి వచ్చిన సౌరబ్, నిశాంత్, అనూష శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనీలు నియోజకవర్గాల్లోని బీఎల్ఏలకు శిక్షణ ఇవ్వనున్నారు.

కుట్రలు జరగకుండా చూసుకోవాలి: మహేశ్ కుమార్ గౌడ్

ఈ సందర్భంగా మాట్లాడిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. కాంగ్రెస్?ను మరింత బలోపేతం చేసేందుకు సమర్థవంతమైన కార్యవర్గాన్ని సిద్ధం చేసేందుకు రాష్ట్రంలో సంఘటన్ సృజన్ అభియాన్ పక్రియ పకడ్బందీగా చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. దాదాపు 90కి పైగా నియోజక వర్గాలలో బీఎల్ఏ పూర్తి చేశామని చెప్పారు. జిల్లా కమిటీలు, మండల కమిటీ లు దాదాపు పూర్తి చేశామన్నారు. పశ్చిమ బెంగాల్?లో 93 లక్షల ఓట్లు తీసేశారని అక్కడ బీజేపీ చేసిన కుట్రలతో ప్రభుత్వమే మారిపోయిందన్నారు. ఇక్కడ అలాంటి కుట్రలు జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ప్రతి ఓటును తప్పకుండా చూసుకోవాలని ఇది చాలా కీలకమైన శిక్షణ. దీన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేసుకోవాలన్నారు. దేశంలో బీజేపీ ఒక విషపూరిత కుట్రలు చేస్తూ చేస్తోందని ఆరోపించారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలకు బిగ్ షాక్

### ఆలయాల్లో వీఐపీ దర్శనాలపై హైకోర్టు సంచలన ఆదేశాలు




**న్యూస్ డెస్క్, 29 మే (తెలుగు గళం న్యూస్ ):** దేవాలయాల్లో నడుస్తున్న వీఐపీ సంస్కృతి, ప్రత్యేక రుసుములతో కూడిన పెయిడ్ దర్శనాలపై మద్రాస్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. "దేవుడి ముందు భక్తులందరూ సమానులే. కేవలం ఆర్థిక స్థితిని బట్టి భక్తుల మధ్య వివక్ష చూపడం, వీఐపీల కోసం సామాన్య భక్తులను ఇబ్బంది పెట్టడం భగవంతుడు కూడా క్షమించని తీవ్రమైన 'ఆధ్యాత్మిక పాపం' " అని న్యాయస్థానం ఘాటుగా పేర్కొంది. తమిళనాడులోని మురుగన్ ఆలయాల్లో ఒకటైన ప్రముఖ తిరుచెందూర్ అరుల్మిగు సుబ్రమణ్య స్వామి' ఆలయ నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వీఐపీ దర్శనాల నియంత్రణపై దాఖలైన పిటిషన్లను విచారించిన సందర్భంగా కోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

ఈ కేసును విచారించిన జస్టిస్ ఎస్.ఎమ్. సుబ్రమణ్యం ధర్మాసనం, ఆలయాల్లో వీఐపీ సంస్కృతిపై భక్తుల్లో ఉన్న అసంతృప్తిని ప్రస్తావిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది: "దేవాలయాలు లాభార్జన కోసం నడిచే సంస్థలు కావు. భగవంతుడిని దర్శించుకోవడానికి వచ్చే వీఐపీలు కూడా అక్కడి కేవలం భక్తులే. ఆలయ ప్రాంగణాల్లో కేవలం 'భగవంతుడు ఒక్కడే వీఐపీ, వీఐపీల ప్రత్యేక దర్శనాల కారణంగా గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు. ఒకవేళ వీఐపీల వల్ల సామాన్యులు ఇబ్బంది పడేతే, వారు పెట్టి శాపనార్థాలు, ఆవేదన ఆ వీఐపీలకే చుట్టుకుంటాయి." అలాగే, డబ్బులు ఎక్కువ ఇస్తే దేవుడికి దగ్గరగా తీసుకెళ్లడం, ఉచిత దర్శనం చేసుకునే వారిని దూరం నుండి చూపించడం వంటి పద్ధతులు రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు (ఆర్టికల్ 14), మత స్వేచ్ఛ (ఆర్టికల్ 25) నిబంధనలకు విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది.

తమిళనాడు ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేసిన ప్రోటోకాల్ పరిధిలోని వీఐపీలకు మాత్రమే ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించాలి. వీఐపీ సౌకర్యం కేవలం ఆయా పదవుల్లో ఉన్న వ్యక్తులకు, వారి తక్షణ కుటుంబ సభ్యులకు (భార్య భర్త, పిల్లలు) మాత్రమే వర్తిస్తుంది. వారి బంధువులను, స్నేహితులను వీఐపీలుగా పరిగణించేకూడదు. వీఐపీలతో పాటు వచ్చే ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది లేదా ఆలయ ఉద్యోగులు ప్రత్యేక క్యూలైన్లలో వెళ్లడానికి వీల్లేదు. వారు సాధారణ లేదా పెయిడ్ లైన్లలోనే వెళ్లాలి. వీఐపీల ప్రత్యేక దర్శన సమయాన్ని కేవలం 10 నిమిషాలకు మాత్రమే పరిమితం చేయాలి. గర్భగుడి ముందు ఎక్కువ సమయం కూర్చోవడం లేదా నిలబడటం ద్వారా ఇతరుల దర్శన హక్కును కాలరాయకూడదు. పెద్ద పెద్ద దేవాలయాల్లో రూ. 300 నుండి రూ. 500 వరకు పెయిడ్ టికెట్లు పెట్టి, 'ద్రవిడ ధర్మం' పేరిట క్లాస్ సిస్టమ్ (ఆర్థిక వివక్షను ప్రోత్సహిస్తున్నారంటూ వచ్చిన పిటిషన్లపై కోర్టు తీవ్రంగా స్పందించింది. సనాతన ధర్మంలో ధనిక, పేద అనే తేడా లేదని, డబ్బు అనేది దేవుడిని చేరుకోవడానికి సాధనం కాకూడదని పేర్కొంటూ. ఈ విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని హిందూ సమయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖలకు మద్రాస్ హైకోర్టు వెకేషన్ బెంచ్ (జస్టిస్ జీ.ఆర్. స్వామినాథన్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణన్) నోటీసులు జారీ చేసింది. వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు, నూతన వధూవరులకు ఇచ్చే మినహాయింపులు మినహా.. మిగిలిన అన్ని రకాల పెయిడ్ కల్చర్, వీఐపీ హంగామాను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కోర్టు తేల్చి చెప్పింది.

## దేశంలో ధాన్యం సేకరణలో రాష్ట్రం నంబర్ వన్: మంత్రి ఉత్తమ్




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్** ధాన్యం కొనుగోలు విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 29 రాష్ట్రాల్లో తెలంగాణలో కొనుగోలు చేస్తున్నట్లు మరెక్కడా చేయడం లేదని దీనిని భారత ప్రభుత్వమే అంగీకరించిందన్నారు. ధాన్యం కనుగోళ్లలో తెలంగాణ నంబర్ 1 అని కేంద్రం చెబుతోందని వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్దతు ధర కోసం రూ. 16 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు చెప్పారు. మేం వచ్చాక రాష్ట్రంలో ఇప్పటి వరకు ఐదు పంటలు పండితే ఐదు పంటల్లో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు జరిపామన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు.

రూ.11 వేల 50 కోట్లు చెల్లించాం:

ఇప్పటి వరకు 11 వేల 50 కోట్లను రైతులకు చెల్లించామన్నారు. అకాల వర్షాలతో 60 లక్షల మెట్రిక్ టన్నుల్లో 9 వేలకు పైగా టన్నుల తడిసిన ధాన్యం ఉందన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరతో కొంటునన్నామని తెలిపారు. కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు ఇసుక, సిమెంట్ ఫ్యాక్టరీల లారీలు ధాన్యం కోసం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో హమాలీల కొరత ఉందని కూలీలు సొంతూళ్లకు వెళ్లి రావడంతో కాస్త ఆలస్యమైందన్నారు. యాసంగిలో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశామన్నారు. బీఆర్ఎస్ వాళ్లు గతంలో 7 వేల కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేస్తే మేం 8 వేల 575 కొనుగోలు కేంద్రాలు పెట్టామని ఇప్పటి వరకు 11 వేల 50 కోట్లను రైతులకు చెల్లించామన్నారు.

## రాహుల్ గాంధీతో భేటీ.. రాజ్యసభ పదవి కోరిన షర్మిల



**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్** ఏపీ కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో కాంగ్రెస్ అధిష్టానం ముందు ఒక కీలక ప్రతిపాదన ఉంచినట్లు సమాచారం. కర్ణాటక కోటా నుంచి తనకు రాజ్యసభ పదవిని కేటాయించాలని రాహుల్ గాంధీని ఆమె కోరినట్లు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ ప్రతిపాదనకు కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఎలాంటి స్పందన వచ్చిందనేది ఇంకా స్పష్టం కానప్పటికీ, ఈ భేటీ ఏపీతో పాటు కర్ణాటక రాజకీయాల్లోనూ తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## దమ్ముంటే నా సవాల్ స్వీకరించు..

### కేటీఆర్ కు పొంగులేటి మరోసారి చాలెంజ్

మొదటి పేజీ తరువాయి




జూన్ 1న మరో 2.5 లక్షల ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించబోతున్నామని హైదరాబాద్ పరిధిలో తొలి విడతలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని స్పష్టం చేశారు.

కాషాయ నేతల కాళ్లు పట్టుకున్న మీకు ఆ అర్హత లేదు:

అవినీతి కేసుల నుండి తప్పించుకోవడానికి ఢిల్లీలో బీజేపీ నేతల ముందు మోకరిల్లింది మీరంటూ కేటీఆర్ పై మంత్రి ధ్వజమెత్తారు. ఈ విషయం స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, మీ సోదరి కవిత సైతం ప్రస్తావించారన్నారు. కేసుల మాఫీ కోసం కాషాయ నేతల కాళ్లు పట్టుకున్న మీకు పౌరుషం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి నుండి డబుల్ బెడ్ రూం ఇండ్ల వరకు అన్నీ మాటలు తప్ప, చేతలు ఎక్కడైనా ఉన్నాయా డ్రామారావు అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అవినీతి, అక్రమాల గురించి కేటీఆర్ మాట్లాడితే.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని ఎద్దేవా చేశారు.

దమ్ముంటే నా సవాల్ స్వీకరించు:

మీవన్నీ ధరణి దందాలు, బినామీల బాగోతాలు, రియల్ ఎస్టేట్ అక్రమాలని, 2014 కు ముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటి? పదేళ్లు అధికారంలో ఉండి విచ్చలవిడిగా ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. గ్రామాల్లో మీరు పదేండ్లలో కట్టిన ఇండ్ల కంటే, కేవలం రెండున్నర సంవత్సరాలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రెట్లు ఎక్కువ ఇండ్లు నిర్మించిందన్నారు. హైదరాబాద్ లో ఇండ్ల నిర్మాణంపై మరొక్కసారి సవాల్ విసురుతున్నానని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఇండ్ల కంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇండ్లు నిర్మిస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. కాంగ్రెస్ ఎక్కువ ఇండ్లు నిర్మిస్తే పోటీకి మీరు దూరంగా ఉంటారా? దమ్ముంటే సవాల్ ను స్వీకరించు కేటీఆర్ అని చాలెంజ్ విసిరారు.

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం..

### సుప్రీంకోర్టులో ఎన్టీఏ అఫిడవిట్ దాఖలు

మొదటి పేజీ తరువాయి

పరీక్షల పారదర్శకతను పెంచేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఇస్రో చీఫ్ కె రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులలో చాలా వరకు ఇప్పటికే అమలు చేశామని, అవన్నీ ముగింపు దశలో ఉన్నాయని ఎన్టీఏ తన నివేదికలో కోర్టుకు తెలిపింది.

అదనపు పోస్టుల ఏర్పాటు..

అయితే, ఎన్టీఏ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి 16 కొత్త సీనియర్ పోస్టులను ఏర్పాటు చేశారు. టెక్నాలజీ ఆపరేషన్స్, టెస్ట్ సెక్యూరిటీని పర్యవేక్షించడానికి ఇద్దరు జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులను అడిషనల్ డైరెక్టర్ జనరల్స్ గా నియమించారు. పరీక్షా కేంద్రాల్లో కచ్చితంగా సీసీటీవీలు తనిఖీ చేయాలని, పరీక్ష ముగిసిన తర్వాత కూడా ఆ ఫుటేజీని కనీసం 90 రోజుల పాటు భద్రపరచాలని ఆదేశించారు. అంతేకాకుండా, రియల్ టైమ్‌లో దొరకని అక్రమాలను గుర్తించేందుకు పరీక్షల అనంతరం సీసీటీవీ ఫుటేజీలపై ఫోరెన్సిక్ విశ్లేషణ జరుపుతామని వెల్లడించింది. భవిష్యత్తులో నీట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష మోడ్‌లో నిర్వహించాలా..? లేక పెన్ అండ్ పేపర్ పద్ధతిలోనే కొనసాగించాలా? అనే అంశంపై ఆరోగ్య మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి హైపవర్డ్ కమిటీ త్వరలోనే నిర్ణయం తీసుకోనుందని ఎన్టీఏ కోర్టుకు అఫిడవిట్ రూపంలో విన్నవించింది.

కో-ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు..

పరీక్షల భద్రత కోసం దేశవ్యాప్తంగా స్టేట్ లెవెల్, డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో అడ్మినిస్ట్రేషన్, పోలీస్, ఇంటెలిజెన్స్, ఎన్టీఏ అధికారులు భాగస్వాములుగా ఉంటారు. ఐఐటీ, యూజీసీ, సీబీఎస్ఈ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నిపుణులను కూడా ఎగ్జామినేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం చేసినట్లుగా ఎన్టీఏ కోర్టుకు తెలిపింది.

## కల్తీ మద్యం తాగి 15 మంది మృతి..

### పలువురి పరిస్థితి అత్యంత విషమం

మొదటి పేజీ తరువాయి

ప్రధాన నిందితుడు అరెస్ట్..



ఆసుపత్రిలో చేరిన బాధితుల్లో చాలామంది తీవ్రమైన లక్షణాలతో బాధపడుతున్నారు. కొందరికి చూపు పూర్తిగా కోల్పోవడం, తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, ఆర్గన్ ఫెయిల్యూర్ కావడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తినట్లుగా వైద్యులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. అయితే పోలీసుల ప్రాథమిక విచారణలో భాగంగా బాధితులు మద్యంలో మిథనాల్ సాధారణం కంటే ఎక్కువ మోతాదులో కలిపినట్లుగా గుర్తించారు. అయితే, ఈ కల్తీ మద్యాన్ని స్థానికంగా తయారు చేసి, సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు యోగేష్ వాంఖడేను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు.. రసాయనాలను ఎక్కడి నుంచి సరఫరా చేశారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## ఆర్‌బీఐ సంచలన ప్లాన్..

### కాగితపు నోట్ల స్థానంలో 'ప్లాస్టిక్ కరెన్సీ'..!

మొదటి పేజీ తరువాయి



పెరుగుతున్న నోట్ల ముద్రణ ఖర్చులు, మార్కెట్‌లో త్వరగా పాడైపోతున్న కాగితపు నోట్ల సంఖ్యను తగ్గించేందుకు ఆర్‌బీఐ ఈ విప్లవాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇటీవల పాట్నా, ముంబైలలో నిర్వహించిన ఆర్‌బీఐ బోర్డు సమావేశాల్లో ఈ పాలిమర్ నోట్ల ప్రవేశంపై కీలక చర్చలు జరిగినట్లు సమాచారం. కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ నోట్లు తయారీ పరంగా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి, ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇవి సులభంగా చిరగవు, తడిసినా పాడవవు ఏటీఎం యంత్రాల ద్వారా కూడా వీటిని సులభంగా సరఫరా చేయవచ్చు. ఈ క్రమంలో ఆర్‌బీఐ మొదట ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇదే కనుక నిజమైతే ఇప్పుడున్న పాత నోట్లను కేంద్ర ప్రభుత్వం విడతల వారిగా రీకాల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## గోదావరి పుష్కరాలపై పవన్ కల్యాణ్ ఫోకస్

### కార్యాచరణ ప్రకటన..




**న్యూస్ డెస్క్, 29 మే తెలుగు గళం న్యూస్ :** గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో మునిగిపోయింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. దీనికోసం డిప్యూటీ సీఎం గ్రౌండ్ లెవల్‌లోకి వెళ్లి మరీ పని చేస్తున్నారు.. ఇక, గోదావరి పుష్కరాల ముందు కాలుష్య నియంత్రణపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. స్వచ్ఛ గోదావరి పవిత్ర పుష్కరాలు పేరుతో కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. ఆరు జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీలను గుర్తించి వాటిని మురుగురహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గోదావరిలోకి మురుగు నీరు నేరుగా కలవకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీల సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శు ద్ధి ప్లాంట్లు నిర్మించాలని.. పీసీబీ మంజూరు చేసిన రూ.100 కోట్ల నిధులతో పాటు అవసరమైతే స్వచ్ఛాంధ్ర నిధులను కూడా వినియోగించాలని ఆదేశించారు.

ప్రస్తుతం రోజుకు 104 మిలియన్ లీటర్ల మున్సిపల్ మురుగు, 8.38 మిలియన్ లీటర్ల గ్రామీణ మురుగు గోదావరిలో కలుస్తోందని అధికారులు గుర్తించారు. మరోవైపు ఆంధ్ర పేపర్స్ నుంచే రోజుకు 32 మిలియన్ లీటర్ల పారిశ్రామిక కాలుష్యం విడుదల అవుతుండగా.. 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం కూడా జీవనదిని తీవ్రంగా కలుషితం చేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామిక కాలుష్య నివారణకు నిరంతర తనిఖీలు నిర్వహించాలని.. ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి 24 గంటల ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ టాస్క్ ఫోర్స్‌కు కంట్రోల్ రూం నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నట్టు తెలిపారు. స్వచ్ఛమైన గోదావరి జలాల్లో భక్తులు పవిత్ర పుష్కరాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## దేశ రాజకీయాల్లో టీడీపీ టాప్

### ప్రాంతీయ పార్టీల్లో ఆదాయంలో నెంబర్ వన్

మొదటి పేజీ తరువాయి



వైఎస్సార్‌సీపీకి రూ.140.05 కోట్లు విరాళాల రూపంలో, ఐటీ రీఫండ్ రూ.18 లక్షలు, డిపాజిట్లపై వడ్డీగా రూ.14 లక్సలు.. ఇతర మార్గాల్లో రూ.27వేలు వచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లపై వడ్డీగా రూ.107.96 కోట్లు, చందాలు- రూ.15.09 కోట్లు, ఐటీ రిఫండ్‌పై వడ్డీగా రూ.13 లక్షలు, ఇతర మార్గాల్లో రూ.48 లక్షల ఆదాయం వచ్చింది. జనసేన పార్టీకి మొత్తం రూ.64 కోట్లలో సభ్యత్వ రుసుం కింద రూ.59.62 కోట్లు, డిపాజిట్లపై వడ్డీ కింద రూ.4.48 కోట్లు వచ్చాయి. 2023-24లో 36 పార్టీలకు రూ.2,463.17 కోట్ల ఆదాయం వస్తే.. 2024-25లో రూ.1,192.94 కోట్లకు తగ్గిందని లెక్కలు చెబుతున్నాయి. బీఆర్ఎస్‌కు ఆదాయం రూ.561 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్-రూ.427 కోట్లు, బీజేడీ- రూ.187 కోట్లు, ఆర్‌జేడీ- రూ.72 కోట్లు, టీడీపీకి-రూ.56 కోట్లు, వైఎస్సార్‌సీపీకి-రూ.50 కోట్ల మేర తగ్గింది.

ఆసక్తికరంగా అన్నా డీఎంకేకు ఆదాయం రూ.39 కోట్లు, ఎంఎన్ఎస్-రూ.37 కోట్లు, జనసేన- రూ.24 కోట్లు, జేఎంఎం-రూ.21 కోట్లు, జేడీయూ- రూ.16 కోట్లు, సీపీఐ ఆదాయం రూ.10 కోట్ల మేర పెరిగింది. వైఎస్సార్‌సీపీ 2024-2025లో వైఎస్సార్‌సీపీ రూ.340 కోట్లు, బీజేడీ రూ.288 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్ రూ.227 కోట్లు, బీఆర్ఎస్ రూ.180 కోట్లు, సమాజ్‌వాదీ రూ.74 కోట్లు, టీడీపీ రూ.61.33 కోట్లు, జనసేన పార్టీ రూ.56.94 కోట్లు ఖర్చు చేశాయి. ఓవరాల్‌గా ప్రాంతీయ పార్టీల్లో ఆదాయంలో టీడీపీ రూ.228 కోట్లు, ఖర్చులో వైఎస్సార్‌సీపీ రూ.340 కోట్లు తొలి స్థానాల్లో నిలిచాయి.

## ప్రవేశ పరీక్షలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన రుష్మిత

వేంసూరు, మే 29 (తెలుగు గళం) న్యూస్: కార్పొరేట్ కళాశాలలలో చేరేందుకై మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన ప్రవేశ పోటీలో వేంసూరు మండలం, మర్లపాడు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.రుష్మిత ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేధా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మార్చినెలలో ప్రతిభ గలిగిన నిరుపేద వర్గాలకు చెందిన బాలికలకు ప్రవేశ పరీక్ష నిర్వహించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించారు.పాల్గొన్న వారిలో మర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థిని రుష్మిత జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.



రుష్మితకు మేధా చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్ ఉచిత విద్యను తమ కళాశాలలో అందించి ఎంబిబియస్ లేదా డిగ్రీ వరకు ఏ కార్పొరెట్ కళాశాలలో చేరినప్పటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని సంస్థ భరిస్తుంది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ వర్గాలకు చెందిన తనను ఎంపిక చేసిన మేధా చారిటబుల్ ట్రస్ట్ కు రుష్మిత కృతజ్ఞతలు తెలిపింది. బైపీసి విభాగం నుండి ఎంబిబియస్. ఉన్నత విద్యను చదవాలనే తన కలను నెరవేరుస్తున్న మేధా చారిటబుల్ ట్రస్ట్ నిజం చేస్తున్నందుకు తాను ఎంతో కృతజ్ఞురాలినని తెలిపింది.

రుష్మిత తండ్రి రాఘవులు మర్లపాడు గ్రామానికిచెందిన వారు. రుష్మిత తన పదవ తరగతివరకు స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్తి చేసారు. తనను ఈ స్థాయిలో నిలిపిన తల్లిదండ్రులకు,గురువులకు ధన్యవాదాలు తెలిపింది.

## విజనరీ కోచింగ్ సెంటర్ విద్యార్థికి ఘన సత్కారం

**పాలిటెక్నిక్ లో స్టేట్ ప్రథమ ర్యాంకర్ అర్వాజ్ అలీకి సత్తుపల్లి మున్సిపాలిటీలో ఘన సన్మానం"**

**ప్రజాపాలన - ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో ప్రతిభావంతుడైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్"**

**విద్యార్థి తండ్రి మహమ్మద్ అఫ్జల్ కు ఘన సత్కారం**







సత్తుపల్లి, ఆర్ సి, మే 29 (తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన "ప్రజా పాలన – ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమం సరికొత్త స్ఫూర్తికి వేదికైంది. తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలోనే ప్రథమ ర్యాంకు సాధించి, సత్తుపల్లి నియోజకవర్గానికి తీరని కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విజనరీ విద్యార్థి మహమ్మద్ అర్వాజ్ అలీని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి విద్యార్థి అర్వాజ్ అలీకి శాలువా కప్పి ఆశీర్వదించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం సత్తుపల్లి ప్రాంతానికే గర్వకారణమని ఆమె కొనియాడారు.

**తండ్రి పట్టుదలకు దక్కిన గౌరవం**

కుమారుడి ఉన్నత చదువుల కోసం, అతని విజయం వెనుక నిరంతరం శ్రమించిన అర్వాజ్ అలీ తండ్రి జర్నలిస్టు మహమ్మద్ అఫ్జల్ ని కూడా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గారు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, అర్వాజ్ అలీ లాంటి ఎందరో యువతకు ఈ విజయం ఒక పెద్ద స్ఫూర్తి అని ఆమె పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ**

"సత్తుపల్లి మట్టిలో ఎంతోమంది మేధావులు, ప్రతిభావంతులు ఉన్నారు అనడానికి అర్వాజ్ అలీ సాధించిన విజయమే నిదర్శనం. ఇలాంటి విజనరీ విద్యార్థులను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత. అర్వాజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మా ప్రభుత్వం తరఫున ప్రతిభ గల విద్యార్థులకు ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుంది. విజనరీ కోచింగ్ సెంటర్ భవిష్యత్తులో అనేక విజయాలు సత్తుపల్లి ప్రాంతానికి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో: మున్సిపల్ చైర్మన్ రెహానా కమలపాషా, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత వేణు, మున్సిపల్ కమిషనర్ నరసింహన్,

చల్లగుల్ల నరసింహారావు,

విజనరీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్లు జొన్నలగడ్డ రాజు, కంచపోగు గోపాలరావు, ఖమ్మంపాటి రామకృష్ణ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్వాజ్ అలీకి శుభాకాంక్షలు తెలిపారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు

దమ్మపేట,మే 29 (తెలుగు గళం) న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్, ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలపై పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా దమ్మపేట మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు శ్రీనిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా దమ్మపేట మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో పండూరి పాల్గొని



మాట్లాడుతూ మే 15 నుంచి మే 25 వరకు 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు.4 విడతలుగా పెట్రోల్ పై 7 రూపాయల 38 పైసలు, డిజిల్ పై 7 రూపాయల 52 పైసలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు, ఇతర ధరలు పెరిగి సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: నాయకులు పండూరి వీరబాబు, సోయం లక్ష్మయ్య, కుంజ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఆల్ హమాలీల నాలుగో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి: సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శీలం నర్సింహారావు**

మధిర, మే 29 (తెలుగుగళం) న్యూస్: ఆల్ హమాలీల(సిఐటియు) నాలుగో రాష్ట్ర మహాసభలు జనగాం పట్నంలో ఈనెల 30న జరగబోతున్నాయని సీడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శీలం నరసింహారావు కోరారు. గురువారం మధిర పట్టణంలో బోడెపూడి భవన్ నందు జరిగిన హమాలీల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభల్లో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అలానే రేట్లు ఒప్పందానికి చట్టబద్ధత కల్పించాలని,నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, చదువుకుంటున్న అమాలీల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన హామాలి కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, పని ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాన్ని, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు జనగామలో సిఐటియు నాలుగో రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున హమాలీలు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో: సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, హమాలీల జిల్లా నాయకులు చింతల నాగరాజు, హమాలీల జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి బోయిన రాము, హమాలీల జిల్లా నాయకులు శ్రీను, హామలి రాష్ట్ర కమిటీ సభ్యులు నామాల శ్రీనివాసరావు, సివిల్ సప్లై కార్మిక నాయకుడు నాగమల్లేశ్వరరావు, ఆల్ హామాలీల పట్టణ ఉపాధ్యక్షుడు రేడపంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## బాల్క సుమన్ ను అరెస్టు చేయాలి

కల్లూరు, మే 29 (తెలుగుగళం) న్యూస్: ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేసిన బారాస పార్టీ నాయకులు బాల్క సుమన్ ను తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తక్కెలపాటి దుర్గాప్రసాద్, కాటేపల్లి కిరణ్, మట్ట రామకృష్ణ గౌడ్,భాగం ప్రభాకర్.. డిమాండ్ చేశారు తాజాగా జరిగిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో సుమన్ ఈ వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు. స్థానిక ఠాణ లో ఎస్.ఐ డి.హరితకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి, మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ దారా రంగా, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు




## డిప్లొమా ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల సత్తా


**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో గంగారం కళాశాల**

సత్తుపల్లి, ఆర్ సి,మే 29(తెలుగుగళం)న్యూస్: రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి విడుదల చేసిన డిప్లొమా నాలుగో, ఐదో సెమిస్టర్, తుది పరీక్షల ఫలితాల్లో బి.గంగారం మండలంలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ మేరకు కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. రెండో సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విభాగంలో పాలోజు గీతాశ్రీ 9.75, పఠాన్ హయతునిషా 9.50, బైరెడ్డి శివాని 9.31 గ్రేడ్ పాయింట్లు సాధించగా, ఎలక్ట్రికల్ విభాగంలో తాటి అభిషేక్ రాజావర్ధన్‌రావు 9.63 గ్రేడ్ పాయింట్లతో ప్రతిభ కనబరిచాడు. మొదటి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ విభాగంలో మిద్దె కృష్ణప్రియ 9.88 గ్రేడ్ పాయింట్లతో అత్యుత్తమ ఫలితం సాధించింది.

విద్యార్థుల్లో అధిక శాతం మంది 9కు పైగా గ్రేడ్ పాయింట్లు సాధించడం విశేషమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫార్మాస్యూటికల్స్ సంస్థ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, విపాసన విద్యా ట్రస్టు ప్రతినిధి బండి అన్విద విద్యార్థులను వర్చువల్ విధానంలో అభినందించారు. జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఆనందదాయకమని, విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, డిప్లొమా డీన్ తోమంద్రు రాంబాబు, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



SAI SPURTHI INSTITUTE OF TECHNOLOGY
(Approved By AICTE, Affiliated to JNTUH, Certified by ISO 9001:2015)
(Accredited by NAAC with B++)
B.Gangaram, Sathupally, Khammam (Dt), Telangana - 507 303,
E-mail : principal@saispurthi.ac.in, sssit.principal@gmail.com,
website : www.saispurthi.ac.in, Ph No : 9032956083.
ESTD : 2001

(Polytechnic Courses- 393)
(C-24) II SEM TOPPERS LIST
A.Y: 2025-2026

II SEM-DCSE:

| S.No | ROLL NO | NAME OF THESTUDENT | SGPA | PHOTO |
|---|---|---|---|---|
| 1 | 25393-CS-005 | GODA YASWANTH | 9.63 | |
| 2 | 25393-CS-034 | SAYYAD NAJEER PASHA | 9.38 | |
| 3 | 25393-CS-031 | TALLURI VEERA VENKATA SATYA TEJESH | 9.25 | |

II SEM-DECE:

| S.No | ROLL NO | NAME OF THESTUDENT | SGPA | PHOTO |
|---|---|---|---|---|
| 1 | 25393-EC-004 | MIDDE KRISHNA PRIYA | 9.88 | |
| 2 | 25393-EC-002 | BURUGU RAJESH | 9.13 | |
| 3 | 25393-EC-007 | SHAIK VASEEM | 8.94 | |



SAI SPURTHI INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
(Approved By AICTE, Affiliated to JNTUH, Certified by ISO 9001:2015)
(Accredited by NAAC B++)
B.Gangaram, Sathupally, Khammam (Dt), Telangana - 507 303.
E-mail : principal@saispurthi.ac.in, sssit.principal@gmail.com.
website : www.saispurthi.ac.in, Ph No : 9032956083, 8639162027.
ESTD : 2001

(Polytechnic Courses- 393)
(C-24&C-21) IV&V SEMESTERS TOPPERS LIST
A.Y: 2025-2026

IV SEM-DCSE:

| S.No | ROLL NO | NAME OF THESTUDENT | SGPA | PHOTO |
|---|---|---|---|---|
| 1 | 24393-CS-030 | PALOJU GEETHASRI | 9.75 | |
| 2 | 24393-CS-019 | BYREDDI SHIVANI | 9.31 | |
| 3 | 24393-CS-007 | PATAN HAYATHU NISHA | 9.5 | |

IV SEM-DECE:

| S.No | ROLL NO | NAME OF THESTUDENT | SGPA | PHOTO |
|---|---|---|---|---|
| 1 | 24393-EC-007 | VISWANADHUNI YASWANTH | 8.75 | |
| 2 | 24393-EC-012 | KAKANABOYINA HEMANTH SAI | 8.25 | |

# ఏరియా పర్సనల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి

## -శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్



సత్తుపల్లి, ఆర్ సి,మే29(తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి ఏరియాలో జి.ఎం కార్యాలయంలో ఏరియా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏరియా ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో సన్మానించారు.అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ కార్మికులకు రావలసిన ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ సకాలంలో ఇచ్చే విధంగా చూడాలని కోరారు. కార్మికుల సంక్షేమం సమస్యల పరిష్కారం సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారం అందే విధంగా చూడాలని, యాజమాన్యం మరియు కార్మికుల సత్సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఏరియా పర్సనల్ మేనేజర్ తిరుపతి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని కార్మికులకు న్యాయం చేసేలా సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఓ.టు జి.ఎం బొల్లం శ్రీనివాస్, జే.వి.యర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, జే.వి.ఆర్ సి.హెచ్.పి డీ.జీ.ఎం సోమశేఖర్, సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారులు ఐఎన్టీయూసీ ప్రతినిధులు పోగల నాగేశ్వరరావు, మోహన్, రషీద్, రాజేందర్, వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ఏనుగల్ గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ కుమార్ యాదవ్

తెలుగు గళం న్యూస్/ పర్వతగిరి / మే 29 :

మండలంలోని ఏనుగల్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా స్వయంగా గ్రామంలోని బోయినికుంటలో మట్టి తవ్వే పనుల్లో పాల్గొని గడ్డపారతో మట్టి తవ్వి తోటి కూలిలకు అందించారు తాను సైతం మట్టిని తట్టతో తీసుకొని వెళ్లి పక్కన పోశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తనకు జాబు కార్డు ఉందని ప్రజాప్రతినిధి అయినా ఉపాధి హామీ కూలి పనులు చేస్తున్నాను అన్నారు తదనంతరం ఉపాధి హామీ చేస్తున్న కూలీల పని వేళలు తెలుసుకొని ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకోవాలని ఓఆర్ఎస్ మజ్జిగ వైద్య సూచనలు పాటించాలని తెలిపినారు



# అన్నారం షరీఫ్ సబ్ స్టేషన్ ప్రాంతాల్లో మంటల ఆర్పివేత.





తెలుగు గళం న్యూస్ పర్వతగిరి. / మే 29 :

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలం లోని అన్నారం గ్రామంలో సబ్ స్టేషన్ వద్ద వ్యవసాయ రైతులు వ్యర్థాలను కొందరు రైతులు నొప్పి పెట్టడంతో నిప్పులు చెలరేగి సబ్ స్టేషన్ ఆవరణకి చేరుకున్నాయి సబ్ స్టేషన్ సిబ్బంది గమనించి స్థానిక సర్పంచిని సమాచారం తెలియపరచడంతో సర్పంచ్ మహేందర్ వెంటనే జీప్ ట్యాంకర్లు ద్వారా, ఫైర్ స్టేషన్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో ఫైర్ స్టేషన్ వచ్చి మంటలు అదుపు చేశారు. జిపి సిబ్బంది, ఫైర్ అధికారులు, సబ్ స్టేషన్ సిబ్బంది, కొందరు రైతులు మంటలను ఆర్పి వేశారు అదుపులోకి తెచ్చారు

# పట్టణంలో ఒక మహిళ అదృశ్యం



తెలుగు గళం న్యూస్/ భద్రాచలం

పట్టణానికి చెందిన మద్దెటి అనూష, వయస్సు. 20 సం రాలు, అను ఆమె ఖమ్మం లోని మమత రోడ్ నందు ఒక బ్యూటిపార్లల్ లొ పని చేస్తుంది. గత 20 రోజుల క్రితం అనూష తన తల్లి గారి ఊరు అయిన భద్రాచలం వచ్చి కొన్ని రోజులు ఉంది తేదీ. 20.05.2026 నా ఖమ్మం వెలుతానని తన తల్లికి చెప్పి ఖమ్మం బయలుదేరి వెళ్ళినది. అప్పటి నుండి ఒక వారం రోజుల వరకు అనూష ఫోన్ కు రెస్పాండ్ కాకపోయేసరికి మద్దెటి లలిత తన కూతురి ఆచూకీ కోసం ఖమ్మం వెళ్లగా అక్కడ తన కూతురు కనిపించకపోయేసరికి లలిత ఖమ్మం హవెలి పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వగా జీరో FIR కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి భద్రాచలం పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ చేయగా ఈ రోజు భద్రాచలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అయిన జి. స్వప్న గారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తప్పిపోయిన వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లయితే భద్రాచలం పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.

# జీనియస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న మోక్షిత్

### గతంలో గిన్నిస్ బుక్‌లో స్థానం

### సంగీత ప్రదర్శనలో పాల్గొని ప్రపంచ రికార్డులో భాగస్వామ్యం

తెలుగు గళం న్యూస్, భద్రాచలం, మే 29



కుక్కునూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బాలుడు శెట్టి మోక్షిత్ రిషి నిహార్ మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని జీనియస్ వరల్డ్ రికార్డ్ సాధనలో భాగస్వామిగా నిలిచి అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.

మోక్షిత్ చిన్న వయసులోనే సంగీత రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. వెంకటాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గోపి--మేరీ దంపతుల ద్వితీయ కుమారుడైన మోక్షిత్, ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ సంగీత కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుమారు 2,000 మంది సంగీత కళాకారులు పాల్గొనగా, ఆ ప్రదర్శన ప్రపంచ రికార్డుగా నమోదైంది.


ఈ కార్యక్రమంలో మోక్షిత్ తన పియానో నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతుల మీదుగా జీనియస్ వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నాడు.

ఇప్పటికే గత ఏడాది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన మోక్షిత్, వరుసగా ప్రపంచ స్థాయి గుర్తింపులు పొందుతూ తన ప్రతిభను చాటుకుంటుండటం విశేషం. సంగీతంపై అంకితభావం, కృషితో ముందుకు సాగుతున్న ఈ బాలుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# జూన్ 3న సికింద్రాబాద్ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. పార్టీ విస్తృత స్థాయి సమావేశం జూన్ 3వ తేదిన సితాఫలమండీ లో నిర్వహించ నున్నట్లు సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, బీ.ఆర్.ఎస్. ముఖ్య నేతల సమావేశం శుక్రవారం సితఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ఓటర్ల సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) ను పార్టీ కార్యకర్తలు, నాయకులు అత్యంత ప్రతిస్తాత్మకంగా పరిగణించాలని తెలిపారు. అదే విధంగా పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు ప్రక్రియను కూడా చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రక్రియ నిర్వహణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు జూన్ 3 వ తేదిన ఉదయం సితఫలలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు హాజరవుతారని, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మూద్ అలీ, శాసనసభ్యులు ముటా గోపాల్, కాలేరు వెంకటేష్ లతో పాటు నేతలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సు



నల్లగొండ : యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ,.... ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకొని యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు. పరిశ్రమలు, వ్యాపార కేంద్రాల ఏర్పాటుపై యువతకు మార్గనిర్దేశం చేయడంలో మిక్కి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.. విజయం సాధించిన పారిశ్రామికవేత్తల అనుభవాల నుంచి స్ఫూర్తి పొందడంతో పాటు, వ్యాపారంలో ఎదురైన వైఫల్యాల నుంచి కూడా గుణపాఠాలు నేర్చుకోవాలని సూచించారు. . సదస్సులో ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలు, యువత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ ,డీజిల్ రేట్లను పెంచి ప్రజలపై భారం మోపడం దుర్మార్గం సిఐటియు ఖండన

సైదాపురం, తెలుగు గళం న్యూస్ –సిఐటియు సైదాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ రేట్లను పెంచినందుకు నిరసనగా సైదాపురం మండల ఉన్న పెట్రోల్ బంకు ముందు సిఐటియు సైదాపురం కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పంచేటి, శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పెట్రోలు ప్రజలకు అందుబాటులో లేకుండా గత 20 రోజుల కిందట పెట్రోల్ కొరతను సృష్టించి అనేక పెట్రోల్ బంకులు లో వందలాదిమంది క్యూ కట్టి పెట్రోల్ పట్టించుకునే పరిస్థితి ఏర్పడింది , ఇలాంటి సమయంలో యుద్ధం పేరుతో బిజెపి ప్రభుత్వం గత 14 రోజుల నుండి సుమారు 5 సార్లు పెట్రోల్, డీజిల్ ను పెంచారు డీజిల్ పై తొమ్మిది రూపాయలు పెట్రోల్ పై ఏడు రూపాయలు పెంచి ప్రజలపై బారాలను మోపి దేశంలో ప్రైవేట్ కార్పొరేట్ , శక్తులకు మేలు చేసే విధంగా అదానీ , అంబానీ ఆస్తులు పెరుగుతున్నాయా తప్ప ప్రజల యొక్క ఆదాయం పెరగడం లేదని నరేంద్ర మోడీ దేశంలో కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ ఉన్నారని తెలియజేశారు ఇప్పటికైనా పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సిఐటియు సైదాపురం కమిటీ నుండి డిమాండ్ చేశారు...



శనివారం,
30 మే 2026
తెలుగు గళం



# కొడంగల్‌లో స్వల్ప వర్షానికే దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు



నారాయణపేట, 29 మే: కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో ఇటీవల కురిసిన స్వల్ప వర్షానికి రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతారం నుండి బ్యాలంపేట వరకు నిర్మించిన డబుల్ రోడ్, బిచ్చాల కల్వర్టు, తిరలాపురం బీటి రోడ్లు వర్షానికి దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపించారు. కొందరు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు కమిషన్లు తీసుకుని నాసిరకమైన పనులు నిర్వహించారని విమర్శించారు. ప్రజాధనం వృథా అయ్యిందని వారు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించారని, కమిషన్లకు లోబడకుండా పనులు జరిగాయని పేర్కొన్నారు. వర్షాకాలం పూర్తిగా ప్రారంభం కాకముందే ఈ పరిస్థితి రావడం పనుల నాణ్యతపై సందేహాలు రేకెత్తిస్తున్నదని తెలిపారు.దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.ఇక కొడంగల్ నియోజకవర్గంలో రైతులు, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వాటిపై సరైన దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. భూదందాలు, నాసిరక పనులు, ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ఈ అంశంపై సీఎం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలను ప్రస్తావించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని తెలిపారు.ఈ సందర్భంగా దౌల్తాబాద్ మండల మాజీ జెడ్పీటిసి కోట్ల మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాబోయే కాలంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించి అక్రమాలను బయటపెడతామని హెచ్చరించారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



పెన్ పహాడ్, మే 29 తెలుగు గళం న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించి, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది అలసత్వం వహించవద్దని ఆదేశించారు.ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. కార్యాలయ సిబ్బంది అంతా విధిగా సమయపాలన పాటించాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ రంజిత్ రెడ్డి, అజీజ్ ఉన్నిసా, సీనియర్ అసిస్టెంట్ రాధా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ ప్రారంభించిన -రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు



సూర్యాపేట,29 మే తెలుగు గళం న్యూస్ :

సూర్యాపేట జిల్లా కేంద్రంలో, వికాస్ ఫార్మసీ కాలేజీలో, జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలతరెడ్డి. అధ్యక్షతన ఇట్టి కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఆవిష్కరణ చేసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు.అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, శిక్షణా కార్యక్రమాల ద్వారా సిద్ధాంతపరమైన అవగాహనతో, పాటు సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలు, అంత్యోదయ సిద్ధాంతం, ప్రజాసేవలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాటించాల్సిన, విధానాలపై దిశానిర్దేశం చేశారు. అలాగే గ్రామ స్థాయి నుండి, బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడంలో, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మరియు మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో గుర్తుతెలియని మహిళ మృతి - ఎస్‌హెచ్‌వో డి. కృష్ణమోహన్ పర్యవేక్షణలో దర్యాప్తు



సైబరాబాద్: దుర్గం చెరువులో శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. చెరువులో మహిళ పడిందన్న సమాచారంతో మాదాపూర్ ఎస్‌హెచ్‌వో డి. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పోలీసు బృందం హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుంది.హైడ్రా సిబ్బంది సహాయంతో చెరువులో గాలింపు చేపట్టగా మహిళ మృతదేహం బయటపడింది. మృతురాలి వయసు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుంది. చామన ఛాయ రంగులో, నలుపు రంగు వెంట్రుకలతో ఉంది. నలుపు రంగు చుడీదార్, క్రీమ్ కలర్ లెగ్గిన్ ధరించి ఉంది.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్‌హెచ్‌వో డి. కృష్ణమోహన్ పర్యవేక్షణలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతురాలి గుర్తింపు, ఘటనకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. స్థానిక సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

ఆచూకీ కోసం విజ్ఞప్తి: మృతురాలి వివరాలు తెలిసినవారు మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712663109 లేదా ఎస్‌హెచ్‌వో డి. కృష్ణమోహన్ సెల్ నంబర్ 8712663100కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# కుత్బుల్లాపూర్‌లో నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్న భీమ్ రాజ్ సేన కంబ్లె రాజేష్



కుత్బుల్లాపూర్ , 29 మే :126 వ డివిజన్ సామాజిక నాయకత్వాన్ని ప్రజా సేవను బలోపేతం చేసే దిశగా ఒక కీలక చర్యగా భీమ్ రాజ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కాంబ్లే రాజేష్, సరితను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126వ డివిజన్ ఉపాధ్యక్షురాలిగా అధికారికంగా నియమించారు. సరిత యొక్క అంకితభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆమెకున్న నిబద్ధతను ప్రశంసిస్తూ పార్టీ సభ్యులు మద్దతుదారుల సమక్షంలో ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా కాంబ్లే రాజేష్ మాట్లాడుతూ, నిజాయితీ, ధైర్యం, దృఢ సంకల్పంతో సమాజానికి సేవ చేయగల నిబద్ధత గల నాయకులను శక్తివంతం చేయడానికి భీమ్ రాజ్ సేన నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సంస్థను బలోపేతం చేయడంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సరిత కీలక పాత్ర పోషిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ రాజ్ సేన నాయకులు, సభ్యులు సరిత,కు అభినందనలు తెలిపి, సంస్థలో ఆమె ప్రయాణం విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకాన్ని నియోజకవర్గం వ్యాప్తంగా స్థానిక మద్దతుదారులు, సామాజిక కార్యకర్తలు స్వాగతించారు. సమాజ సేవయే నాయకత్వానికి నిజమైన బలం. అని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ సిబ్బందికి ఘన వీడ్కోలు

గీసుకొండ,29 మే తెలుగు గళం న్యూస్ :

పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీ అయిన ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ సుదర్శన్, హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, పోలీస్ కానిస్టేబుల్ మహేందర్, పోలీస్ కానిస్టేబుల్ హరికృష్ణలకు శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన అధికారులు, సిబ్బంది గీసుగొండలో పనిచేసిన అనుభవాలను సహచరులతో పంచుకున్నారు. విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం, కృషి, నిజాయితీ సేవలను సహచర పోలీసులు కొనియాడారు. అనంతరం వారికి శాలువాలు, పూలమాలలతో సన్మానం చేసి, భవిష్యత్ విధుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# జవాను విగ్రహా ఆవిష్కరణ

అమలాపురం మే 29 తెలుగు గళం న్యూస్ : కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామానికి చెందిన ఆర్మీ జవాను బి నాగబాబు మరణానంతరం ఏర్పాటు చేసిన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాను నాగబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# వేసవిలో తలనొప్పి సమస్య రోజు రోజుకీ ఎక్కువవుతుందా.. అందుకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే

హెల్త్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్): వేసవి వేడి రోజురోజుకీ పెరుగుతున్న కొద్దీ మైగ్రేన్ సమస్యతో బాధపడేవారిలో తలనొప్పి ఎక్కువవుతోంది. అధిక ఉష్ణోగ్రతలు, డీహైడ్రేషన్, ఎండలో ఎక్కువసేపు తిరగడం, నిద్రలేమి వంటి కారణాలు మైగ్రేన్‌ను మరింత తీవ్రమయ్యేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే కొన్ని సాధారణ జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించడం ద్వారా మైగ్రేన్ దాడులను కొంతవరకు నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. వేసవిలో మైగ్రేన్‌కు ప్రధాన కారణాలుగా భోజనం మానేయడం, సరైన నిద్ర లేకపోవడం, అధిక ఒత్తిడి, రాత్రివేళల్లో ఎక్కువసేపు మొబైల్ లేదా కంప్యూటర్ స్క్రీన్ చూడడం, ఎండలో ప్రయాణాలు చేయడం, ప్రాసెస్డ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వంటి అంశాలు ఉంటున్నాయి. కొంతమందిలో చాక్లెట్, చీజ్ వంటి ఆహారాలు కూడా ట్రిగ్గర్‌గా పనిచేస్తాయని చెబుతున్నారు.



వేళకు భోజనం చేయాలి..

మైగ్రేన్ బాధితులు భోజన సమయాలను కచ్చితంగా పాటించడం చాలా ముఖ్యం. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఒకే సమయాల్లో తీసుకోవడం మంచిది. భోజనం మానేయడం వల్ల తలనొప్పి ముదిరే అవకాశముంటుంది. శరీరంలో నీటి లోపం లేకుండా చూసుకోవడం కూడా అత్యంత అవసరం. రోజుకు కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగాలి. గుండె లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీటి పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం మైగ్రేన్ నియంత్రణలో సహాయపడుతుంది. టోఫు, పనీర్, క్వినోవా, బాదం, పప్పులు, గుడ్లు, శనగలు, గ్రీక్ యోగర్ట్ వంటి పదార్థాలను ఆహారంలో చేర్చాలి. సాచ్యురేటెడ్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్, డీప్ ఫ్రైడ్ ఫుడ్స్‌ను తగ్గించడం మంచిది. ఇవి మైగ్రేన్ దాడులను పెంచే అవకాశం ఉంటుంది.

టీ, కాఫీలకు బదులు వీటిని సేవించాలి..

ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగకూడదు. వీలైతే వాటి బదులుగా కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. రోజూ ఆరు నుంచి పది గుమ్మడి గింజలు తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉంటుంది. అలాగే రోజుకు సుమారు 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పండ్ల రసాల కంటే పూర్తి పండ్లనే తినడం మంచిది. అదనంగా చక్కెర కలిపిన శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్, మద్యం వంటి వాటిని దూరంగా ఉంచాలి. అధిక చక్కెర కూడా మైగ్రేన్‌కు కారణమవుతుంది, అందుకే చాక్లెట్, చీజ్ వంటి పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి.

వ్యాయామం కూడా ముఖ్యమే..

ఆహారంతో పాటు వ్యాయామం కూడా మైగ్రేన్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. నడక, జాగింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్, జుంబా వంటి శారీరక చలనం ఉన్న కార్యకలాపాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మైగ్రేన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని హెచ్చరిక సంకేతాలను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. తలనొప్పితో పాటు చూపు సమస్యలు, జ్వరం, మెడ బిగుసుకుపోవడం, కొత్తగా ప్రారంభమైన తీవ్రమైన తలనొప్పి, నడవడంలో ఇబ్బంది, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే న్యూరాలజిస్ట్‌ను సంప్రదించాలి. అలాగే వారానికి రెండు సార్లకు మించి తలనొప్పి వస్తే వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం.

# పిల్లల్లో పెరుగుతున్న ఏఎస్‌డీ సమస్య.. ముందుగానే గుర్తిస్తే మేలు

హెల్త్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్): ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో ఎక్కువగా గుర్తించబడుతున్న న్యూరో డెవలప్‌మెంటల్ సమస్యలలో ఒకటిగా మారుతోంది. సామాజిక పరస్పర చర్యలు, కమ్యూనికేషన్, ప్రవర్తనలో ప్రత్యేక లక్షణాలతో కనిపించే ఈ పరిస్థితి పిల్లల రోజువారీ జీవితంపై ప్రభావం చూపుతోంది. అయితే సరైన సమయంలో సరైన మద్దతు లభిస్తే ఆటిజం ఉన్న పిల్లలు కూడా ఆత్మవిశ్వాసంతో, భద్రతతో ఎదుగుతారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చికిత్స మాత్రమే కాకుండా ఇంటి వాతావరణం కూడా కీలక పాత్ర పోషిస్తుందని సూచిస్తున్నారు. పిల్లలు కళ్లలోకి చూడకపోవడం, పేరు పిలిచినా స్పందించకపోవడం, మాట్లాడకపోవడం, చూపించి చెప్పే అలవాటు లేకపోవడం లేదా ముందుగా వచ్చిన కొన్ని నైపుణ్యాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. చిన్న వయస్సులోనే సమస్యను గుర్తించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని చెబుతున్నారు.



ప్రారంభ దశలోనే మద్దతు అవసరం..

ప్రారంభ దశలోనే మద్దతు అందించడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. జీవితంలోని తొలి సంవత్సరాల్లో సరైన సహాయం అందితే కమ్యూనికేషన్, ప్రవర్తన, స్వతంత్రంగా పనులు చేసుకునే సామర్థ్యంలో మెరుగుదల కనిపించే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు, తాతమ్మలు, సోదరులు పిల్లలకు మొదటి మద్దతుదారులుగా ఉండాలని సూచిస్తున్నారు. థెరపీ సెంటర్లలో మాత్రమే కాదు, ఇంట్లో ప్రతిరోజూ జరిగే ఆటలు, సంభాషణలు, పరస్పర చర్యల ద్వారా కూడా ప్రారంభ సహాయం అందించవచ్చని చెబుతున్నారు. చిన్నారులను స్క్రీన్‌లకు ఎక్కువగా అలవాటు చేయకుండా ఉండటం కూడా అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రెండేళ్ల వయస్సు వచ్చే వరకు స్క్రీన్ టైమ్ ను పూర్తిగా నివారించడం మంచిదని చెబుతున్నారు. బదులుగా పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి ఆడే ఆటలు, పాల్గొనే కార్యకలాపాలను ప్రోత్సహించాలని సూచిస్తున్నారు.


మాట్లాడడంలో ఇబ్బంది పడితే..

మాట్లాడడంలో ఇబ్బంది పడే పిల్లలకు ూబస్త్రఎవత్ఫ్అజవ ఖఅస ూశ్రీవతీఅఫ్అజవ జశీఎఎబఅఱఎఫ్అశీఅ (ూూజ) పద్ధతులు ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. పిక్చర్ బోర్డులు, కమ్యూనికేషన్ పుస్తకాలు, టాబ్లెట్‌లలో ఉండే స్పీచ్ యాప్స్ ద్వారా పిల్లలు తమ అవసరాలు, భావాలను వ్యక్తపరచగలుగుతారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో మాట్లాడేటప్పుడు అదే గుర్తులను ఉపయోగించడం ద్వారా పిల్లలకు అర్థం కావడం సులభమవుతుంది. దీని వల్ల నిరాశ తగ్గి, కమ్యూనికేషన్ మెరుగుపడే అవకాశం ఉంటుంది. ప్రతి చిన్నారిలో ఉండే ప్రత్యేక ఆసక్తులను గుర్తించి వాటి ద్వారా నేర్పించడం కూడా మంచి ఫలితాలు ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు పిల్లలకు ట్రైన్లు ఇష్టమైతే వాటి ద్వారా లెక్కలు, కథలు, వర్గీకరణ వంటి కార్యకలాపాలు నేర్పించవచ్చు. రంగులు, బ్లాక్స్, మట్టి వంటి సృజనాత్మక వస్తువులు పిల్లలు భావాలను వ్యక్తపరచడంలో సహాయపడతాయి. పిల్లల ఆసక్తుల ఆధారంగా నేర్పితే ఒత్తిడి తగ్గి, నేర్చుకోవడం ఆనందంగా మారుతుందని చెబుతున్నారు.

క్రమబద్ధమైన దినచర్య ఉండాలి..

పిల్లలకు క్రమబద్ధమైన దినచర్య ఉండటం కూడా చాలా అవసరం. నిద్రలేవడం, భోజనం, ఆటలు, చదువు, నిద్ర వంటి కార్యకలాపాలకు ఒక నిర్దిష్ట సమయ పట్టిక ఉండేలా చూడాలి. చిత్రాలతో కూడిన విజువల్ టైమ్‌టేబుల్స్ ఉపయోగిస్తే పిల్లలకు అర్థం అవడం సులభమవుతుంది. రోజూ ఒకే విధమైన క్రమం పాటించడం వల్ల పిల్లల్లో ఆందోళన తగ్గి భద్రత భావన పెరుగుతుంది. ఆటిజం ఉన్న పిల్లలను చూసుకోవడం తల్లిదండ్రులకు భావోద్వేగపరంగా కష్టంగా మారే అవకాశమూ ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు కూడా తమ ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పట్టించుకోవాలి. అవసరమైతే కౌన్సెలింగ్ తీసుకోవడం, ఇతర తల్లిదండ్రులతో మాట్లాడడం, సపోర్ట్ గ్రూప్‌లలో చేరడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఆటిజం ఉన్న పిల్లలను మార్చాలని కాదు, వారిని అర్థం చేసుకుని వారికి అనుకూలమైన వాతావరణం కల్పించడమే అసలు లక్ష్యం. కుటుంబం నుంచి వచ్చే ప్రేమ, సహనం, ప్రోత్సాహం పిల్లల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు.

## రెజ్లర్ వినేష్ ఫోగట్‌కు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్.. ఆసియా గేమ్స్ ట్రయల్స్‌కు అనుమతి



స్పోర్ట్స్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్ ): భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ కు సుప్రీంకోర్టు లో ఊరట దక్కింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. వినేష్ ఫోగట్ దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన అథ్లెట్ అని కొనియాడింది. "ఈ స్థానంలో వేరే ఎవరైనా ఉండి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. కానీ, ఆమె (వినేష్ ఫోగట్) ఈ దేశం గర్వపడేలా చేసింది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే, అదే సమయంలో క్రీడాకారిణిని ఉద్దేశించి.. "నువ్వు దేశం గర్వించదగ్గ అద్భుతమైన అథ్లెట్‌వి. కానీ, ఎప్పుడైనా దేశమే మొదటి స్థానంలో ఉంటుంది" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

హైకోర్టుల జోక్యంపై తీవ్ర అసంతృప్తి..

వినేష్ ఫోగట్‌ను ట్రయల్స్‌కు అనుమతిస్తూ ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును డబ్ల్యూఎఫ్ఐ సవాలు చేయగా, ఈ విషయంలో హైకోర్టు వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్రీడలకు సంబంధించిన వ్యవహారాల్లో కోర్టులు అంత సులభంగా, వేగంగా జోక్యం చేసుకోవడం సరైన పద్ధతి కాదని ఆక్షేపించింది. విచారణలో భాగంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ మౌఖికంగా స్పందిస్తూ.. "ఇవి మెడికల్ కాలేజీ అడ్మిషన్లు కావు.. ఇవి జాతీయ, అంతర్జాతీయ క్రీడల ఎంపికలు. ఇలాంటి విషయాల్లో కోర్టులు జోక్యం చేసుకుంటూ మొత్తం షెడ్యూల్‌ను అస్తవ్యస్తం చేయడం సరికాదు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. క్రీడా నిబంధనలు, షెడ్యూళ్ల పరిరక్షణ ముఖ్యమని కోర్టు పేర్కొంది.

## 'ఫిఫా'కు భారీ షాక్!




స్పోర్ట్స్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్ ): 2026 ఫిఫా ప్రపంచకప్ ప్రారంభానికి కేవలం మరో రెండు వారాల సమయం మాత్రమే మిగిలి ఉండగా, ఫిఫా టోర్నమెంట్ నిర్వాహకులకు ఊహించని చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ప్రతిష్టాత్మక మెగా టోర్నీ ఫైనల్ మ్యాచ్‌తో పాటు కీలక మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తున్న అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ రాష్ట్రాల అధికార యంత్రాంగం నిర్వాహకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయపోరాటానికి సిద్ధమైంది. ప్రపంచకప్ మ్యాచ్‌ల టికెట్ల ధరలను, ముఖ్యంగా మెట్‌లైఫ్ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ టికెట్ల రేట్లను సామాన్య అభిమానులకు అందనంత ఎత్తులో, అడ్డగోలుగా పెంచేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారిక రీసేల్ మార్కెట్‌లలో కూడా బ్లాక్ దందా తరహాలో విపరీతమైన ధరలకు టికెట్లు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. టికెట్ల లభ్యత, అసలు ధరలు, సీటింగ్ కేటగిరీల విషయంలో నిర్వాహకులు వినియోగదారులను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేశారని న్యూయార్క్, న్యూజెర్సీ వినియోగదారుల రక్షణ విభాగాలు స్పష్టం చేశాయి. హిడెన్ ఫీజులు, అనధికారిక ప్లాట్‌ఫారమ్‌ల ప్రమోషన్స్ ఇందులో ఉన్నట్లు తేలింది.

ఫిఫా అభిమానుల నుండి వస్తున్న వరుస ఫిర్యాదుల నేపథ్యంలో, స్థానిక అటార్నీ జనరల్ కార్యాలయాలు రంగంలోకి దిగాయి. క్రీడల పేరుతో దోపిడీ చేయడాన్ని సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు, లాజిస్టిక్స్ పనుల్లో నిమగ్నమై ఉన్న ఫిఫా మరియు స్థానిక నిర్వాహకులకు ఈ లీగల్ నోటీసులు ఊహించని షాక్ ఇచ్చాయి. ఈ మెగా ఈవెంట్ సజావుగా సాగాలంటే, తక్షణమే టికెటింగ్ విధానంలో మార్పులు చేసి కోర్టుల నుండి క్లియరెన్స్ పొందాల్సిన ఉత్కంఠభరిత పరిస్థితి నెలకొంది.

## హార్దిక్ పాండ్యాకు ముంబై షాక్!



స్పోర్ట్స్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్ ): ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఘోర వైఫల్యంపై ఆ జట్టు యాజమాన్యం తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్టు సమాచారం. త్వరలోనే ఎంఐ యాజమాన్యం టీంలో భారీ మార్పులు చేపట్టనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. గత రెండు సీజన్లుగా జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించినప్పటి నుండి ముంబై జట్టు ఆశించిన ఫలితాలను సాధించలేకపోవడమే కాకుండా, జట్టులోని ఆటగాళ్ల మధ్య సమన్వయ లోపం కూడా స్పష్టంగా కనిపించింది.

ప్రస్తుత 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఆడిన లీగ్ మ్యాచ్‌లలో అత్యధిక శాతం ఓటములను చవిచూసి, పాయింట్ల పట్టికలో ఏకంగా 9వ స్థానానికి పడిపోయింది. గతంలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఒక బలమైన జట్టు ఇలా వరుసగా రెండు సీజన్ల పాటు పట్టికలో చివరి స్థానాల్లో నిలవడాన్ని ఫ్రాంచైజీ యాజమాన్యం చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ వైఫల్యాలకు బాధ్యతగా హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుండి తొలగించడమే కాకుండా, రాబోయే సీజన్ల కోసం అతడిని అసలు జట్టులోనే ఉంచాలా లేక వేరే జట్టుకు ట్రేడ్ చేయాలా అనే అంశంపై ముంబై ఫ్రాంచైజీ అంతర్గత సమీక్ష నిర్వహించనుంది.

కేవలం కెప్టెన్సీ మార్పు మాత్రమే కాకుండా, ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్, కోచింగ్ స్టాఫ్ కూడా ప్రస్తుత జట్టు తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఈ సీజన్ ముగిసిన తర్వాత కోచింగ్ బృందం ఇచ్చిన నివేదికల ప్రకారం.. ప్రణాళికలను మైదానంలో సరిగ్గా అమలు చేయని మరికొంతమంది ఆటగాళ్లను కూడా జట్టు నుండి తొలగించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాబోయే ఐపీఎల్ మెగా వేలం లేదా రాబోయే సీజన్లను దృష్టిలో ఉంచుకుని ముంబై ఇండియన్స్ తమ కోర్ టీమ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలని భావిస్తోందని, త్వరలోనే కొత్త కెప్టెన్, జట్టు భవిష్యత్తు ప్రణాళికలపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## క్వాలిఫయర్-2లో రాజస్థాన్‌పై గుజరాత్ ఘనవిజయం.. ఫైనల్లో బెంగళూరుతో ఢీ.!




స్పోర్ట్స్ న్యూస్, 29 మే (తెలుగు గళం న్యూస్ ): ఐపీఎల్ 2026 ముగింపు దశకు చేరుకుంది. లీగ్ అంతటా అద్భుత ప్రదర్శన చేసిన గుజరాత్ టైటాన్స్, క్వాలిఫయర్-2 పోరులో రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఊహించని రీతిలో ఛేధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో మే 31న అహ్మదాబాద్‌లోని తమ హోమ్ గ్రౌండ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో ఫైనల్ పోరుకు గుజరాత్ సిద్ధమైంది. క్వాలిఫయర్-1లో బెంగళూరు చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో టైటాన్స్ ఉంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు సాధించగా, గుజరాత్ టైటాన్స్ 18.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసి ఘనవిజయం సాధించింది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు వారి బ్యాటర్లు బలమైన స్కోరును అందించారు. ఈ సీజన్ అంతటా క్రికెట్ ప్రపంచాన్ని తన ఆటతో ఆకట్టుకున్న 15 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోసారి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 4 పరుగుల తేడాతో సెంచరీ మిస్ చేసుకున్న సూర్యవంశీ, 96 పరుగుల క్లాస్ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ జట్టుకు కొండంత అండగా నిలిచాడు. ఆయన ఇన్నింగ్స్ ఇచ్చిన ఊపుతో, ఆఖర్లో వచ్చిన డొనోవన్ ఫెరీరా కేవలం 11 బంతుల్లోనే 38 పరుగులు చేసి మెరుపులు మెరిపించడంతో గుజరాత్ ముందు 215 పరుగుల భారీ టార్గెట్ నమోదైంది.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్‌కు వారి ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, బి. సాయి సుదర్శన్ తిరుగులేని ఆరంభాన్ని ఇచ్చారు. జొఫ్రా ఆర్చర్ వేసిన ఇన్నింగ్స్ మొదటి ఓవర్ లోనే 19 పరుగులు రాబట్టి ఛేజింగ్‌ను ధాటిగా ప్రారంభించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104 పరుగులు చేసి, ఒక 'మెజెస్టిక్' సెంచరీతో జట్టును ముందుండి నడిపించాడు. అతనికి చక్కని సహకారం అందించిన సాయి సుదర్శన్ 32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్సర్‌తో 58 పరుగులు చేసి అర్ధ సెంచరీ మార్కును అందుకున్నాడు. వీరిద్దరూ మొదటి వికెట్‌కు భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి మ్యాచ్‌ను పూర్తిగా గుజరాత్ వైపు తిప్పారు. ఇదే సీజన్‌లో ఇద్దరు బ్యాటర్లూ 700 ప్లస్ పరుగుల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించారు. అయితే, సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తూ షాట్ ఆడే క్రమంలో బ్యాట్ చేతిలో నుంచి జారి వికెట్లపై పడటంతో 'హిట్ వికెట్' రూపంలో వెనుతిరిగాడు. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో ఇలా హిట్ వికెట్ కావడం గమనార్హం. ఆ తర్వాత కొద్దిసేపటికే గిల్ కూడా ఆర్చర్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా అవుటయ్యాడు.

ఓపెనర్లు ఇద్దరూ అవుటైనప్పటికీ గుజరాత్ విజయం సులువైంది. వాషింగ్టన్ సుందర్ 16 పరుగులు చేసి అవుటైన తర్వాత, క్రీజులోకి వచ్చిన స్పెషలిస్ట్ రాహుల్ తెవాటియా 11 బంతుల్లో 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను ముగించాడు. 19వ ఓవర్ వేసిన బ్రిజేష్ శర్మ బౌలింగ్‌లో తెవాటియా వరుసగా రెండు ఫోర్లు, ఆపై లాంగ్ ఆన్ మీదుగా ఒక భారీ సిక్సర్ బాది గుజరాత్ టైటాన్స్‌ను గెలిపించాడు. జోస్ బట్లర్ 9 పరుగులతో క్రీజులో ఉన్నాడు. గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యధిక సక్సెస్‌ఫుల్ రన్‌చేజ్ కావడం విశేషం. ఈ అద్భుత విజయంతో గుజరాత్ టైటాన్స్ మూడోసారి ఐపీఎల్ ఫైనల్‌కు అర్హత సాధించి టైటిల్ పోరుకు సిద్ధమైంది.

# ప్రొడ్యూసర్లకు ఊరట



కోలీవుడ్ నటుడు ధనుష్ తన పారితోషకం విషయంలో ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. తాజాగా ఆయన 'కర' చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు. ఈ సినిమా కోసం ఆయన ఏకంగా రూ.60 కోట్ల పారితోషకం అందుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ చిత్ర నిర్మాణానికి కేవలం రూ.25 కోట్ల మాత్రమే ఖర్చైనట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, ధనుష్‌కు ఉన్న క్రేజ్ కారణంగా ఓటీటీ, శాటిలైట్, మ్యూజిక్ హక్కుల రూపంలో చిత్రానికి మంచి బిజినెస్ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ధనుష్ 'అమరన్' మూవీ దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

ఈ చిత్రం కోసం ఆయన ఏకంగా రూ.70 కోట్ల వరకు పారితోషకం తీసుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలా ధనుష్ పారితోషకం భారీగా పెరుగుతున్న నేపథ్యంలో తన వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై తాను నటించబోయే సినిమాల్లో తన సొంత నిర్మాణ సంస్థను భాగస్వామిగా ఉంచాలని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. అలాగే సినిమా బిజినెస్ మొత్తం పూర్తైన తర్వాతే తన పారితోషకం తీసుకోవాలనే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా చేస్తే నిర్మాతలపై ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని ధనుష్ భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# 'అరసన్'లో యంగ్ బ్యూటీకి బంపర్ ఆఫర్

కోలీవుడ్ యంగ్ బ్యూటీ యోగలక్ష్మి వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఫుల్ పాపులారిటీ రాబట్టుకుంది. ఇక నటనపై ఆసక్తితో 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చిన ఆమె తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల నుండి ప్రశంసలు దక్కించుకుంది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడంతో యోగలక్ష్మికి ఊహించని క్రేజ్ ఏర్పడింది. తాజాగా, ఈ అమ్మడు ఓ బంపర్ ఆఫర్ అందుకుంది. తమిళ స్టార్ డైరెక్టర్ వెట్రిమారన్, హీరో శింబు కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ సినిమా 'అరసన్'లో మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ విషయాన్ని ఓ అవార్డ్ ఫంక్షన్‌లో స్పష్టం చేస్తూ అందరినీ ఆశ్చర్య పరిచింది. "నేను 'అరసన్' సినిమాలో శింబు గారికి జోడీగా నటిస్తున్నాను. ఈ పెద్ద ప్రాజెక్ట్‌లో నాకు అవకాశం దక్కిందని తెలియగానే మొదట మా అమ్మకు ఫోన్ చేసి చెప్పాను.

ఆమె ఎంతో సంతోషపడ్డారు. వెట్రిమారన్ లాంటి గొప్ప దర్శకుడి దర్శకత్వంలో, శింబు లాంటి స్టార్ హీరోతో కలిసి పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఉత్కంఠభరితమైన ప్రయాణం కోసం నేను ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను" అంటూ యోగలక్ష్మి చెప్పుకొచ్చింది. కాగా.. మధ్యలో కొన్ని కారణాల వల్ల ఆగిన ఈ సినిమా షూటింగ్, చెన్నైలోని ఈసీఆర్ పరిసరాల్లో మళ్లీ మొదలైన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ 'వడ చెన్నై' వాతావరణాన్ని తలపించేలా ఒక భారీ సెట్ వేసి, యోగలక్ష్మి, శింబులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. వి క్రియేషన్స్ బ్యానర్‌పై కలైపులి ఎస్. థాను నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో ఆండ్రియా, సముద్రఖని వంటి సీనియర్ నటులు ఉన్నప్పటికీ.. కథలో శింబు సరసన యోగలక్ష్మి పాత్ర చాలా కీలకంగా, ఎంతో ప్రాధాన్యతతో ఉండబోతోందని తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఈ ఏడాది దీపావళి కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# జక్కన్నకు షాక్

## వారణాసి నుంచి మరో లీక్ !

ప్రిన్స్ మహేష్ బాబు, రాజమౌళి దర్శకత్వంలో వస్తున్న లేటెస్ట్ మూవీ వారణాసి. ఈ సినిమా షూటింగ్ చాలా వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది రిలీజ్ కానున్న ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా మెరువనున్నారు. అయితే ఈ భారీ బడ్జెట్ సినిమాకు ఊహించని షాక్ తగిలింది. ఈ సినిమాకు మొదటి నుంచి లీక్ ల బెడద ఎదురు అవుతూనే ఉంది. మొన్న ఒడిస్సా లో జరిగిన తొలి షెడ్యూల్ షూటింగ్ టైంలో కొన్ని సీన్స్ వైరల్ గా మారాయి.


ఇప్పుడు కీలకమైన ఉగ్రభట్టి గుహ సన్నివేశానికి సంబంధించిన భారీ సెట్ స్టిల్స్ సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. దీంతో సీరియస్ అయిన జక్కన్న, లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారట. ఇలా ప్రతి సీన్ లీక్ చేస్తే.. ఎలా అని ఇప్పటికే చిత్ర బృందం సభ్యులకు వార్నింగ్ ఇచ్చారట. ఇది ఇలా ఉండగా పాన్ ఇండియా రేంజ్ లో వస్తున్న ఈ సినిమా.. టైం ట్రావెల్, మైథాలజీ నేపథ్యంలో వస్తున్నట్లు టాక్. ఇక ఈ మూవీలో రుద్ర అనే శివ భక్తుడి పాత్రలో మహేష్ బాబు మెరుస్తున్నారు.

# 'సిగ్మా' రిలీజ్ డేట్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న సరికొత్త యాక్షన్ అడ్వెంచర్, కామెడీ ఎంటర్‌టైనర్ చిత్రం 'సిగ్మా'. కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా సినిమా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఇందులో సందీప్ కిషన్ సరసన 'జాతి రత్నాలు' ఫేమ్ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తుండగా, మరో గ్లామరస్ బ్యూటీ కేథరీన్ థ్రెసా ఒక కీలక పాత్రలో కనిపించబోతోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

ఈ క్రమంలోనే.. మూవీ మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు. అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీని జూలై 31న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. అంతేకాకుండా సందీప్ కిషన్ పోస్టర్‌ను కూడా విడుదల చేసి హైప్ క్రియేట్ చేశారు. ఇందులో ఆయన రక్తం కారుతున్న పారను పట్టుకుని ఆగ్రహంతో కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే.. బాక్సాఫీసు వద్ద సందీప్ మాస్ యాక్షన్ యాక్షన్స్‌తో చరిత్ర సృష్టించబోతున్నట్లు అర్థమవుతోంది. ఒకవైపు సందీప్ కిషన్ మార్క్ కామెడీ, యాక్షన్.. మరోవైపు విజయ్ కొడుకు జాసన్ సంజయ్ డైరెక్షన్ కావడంతో ఈ 'సిగ్మా' సినిమాపై అటు టాలీవుడ్‌తో పాటు ఇటు కోలీవుడ్‌లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.